# విపంచి

అడివి బాపిరాజు

యువ వసంతము

1935

University of Hyderabad
LIBRARY
Acc. No. 29153
Dated 8.9.87
Hyderabad - 500 134.

T
81
B22V

ఈ మనోహర గీతికాస్తోమము, మాల-
పించు కొన్నది విశ్వవిపంచి మున్నె ;
మఱల నవరాగమున మధు మారుతమున
కులికి మాఱుమ్రోఁగినవి కోకిల గళాన.

# ఆ వా హ న ము

ఉదయింపఁ గదవోయి. భాస్కరుఁడ,
ప్రత్యుత్థానముల్ సేయు ను
న్నది ; బంగారఁపు చల్వ చప్పరములన్
బన్నించి, విస్వాధి సం
బుధ సౌధమ్ములు చిత్రవర్ణములఁ
జెల్వొం దీర్చుచున్ నా యుషా
ముదితారత్నము ; ఈ యుగాది పొడుపుం
బ్రొద్దుల్ జగత్ క్షేమముల్.

నిండిన తేనెతో వలపు నిండిన
డెందము గాన్క పెట్టఁ గై
దండకు వేచియుండె, మమతల్ పెను
రించిన కావిమోవి, నాం

ర్తాండ, మిటారి తమ్మి జవరాలిదిగో!
సుకవీంద్ర రాణ్మణీ
మండనుత్రైన ఈ యలికుమారకు
లింతకు విస్మయింపరే?

పసడమ్ముల్ వెలివెట్టు మావి చిగురుం
బజ్జీలు నోరూరఁగా
రవపుం గ్రొంజవివీకేం గోకిలపుం
బేరంబారంభ్రం సొంపాటుగా,
నవలీంగామయ పంచమ శ్రుతుల
సంధానించి నీకై సుధా
రవళిన్ మంగళ మాలపించిరి, జగ
ద్రక్షాను రాగాకృతీ!

అరవిచ్చిన వెల్ల లతాంతచయము,
కోరిపాడిన వెల్ల శకుంతసమితి,
ప్రకృతిమాత సహస్రకరమ్ము లెత్తి
స్వస్తి నుడివెడి. అవతరింప గదవోయి!

# ప్రణయబంధము

అటునటుఁ జిక్కు పడ్డ తుహినాంబువు
లల్లన జాఱి మోవి చెం
గటఁ దరితీపి వెన్నెలల కాంతులఁ
దాపులు ప్రోవుసేయఁ, జె
క్కిటఁ జెమరించు కోరికలు క్రేఁగనులం
దగుపింప, మాటి కా
రటముఁ గుంపు, తమ్మిజవరాల,
మనుల్ వినిపింపవేమియో ?

కలికీ, దాఁపుర మేటికే ? మసక
చీఁకట్లింకఁ గాఁగ్రొక్కన్న పం
దిలి విప్పింపఁగఁ బోవు, దైవత
పురంధ్రీవాణి విస్వాధిలో

వెలుఁగుం బాసిన కాలదీపికల
నార్పింపంగ లే; దేల ప్రా
ద్ధుల గొండం దిలకింతు వింత వినఁ
గాదో నీ రహోవృత్తముల్ ?

కోరిక దీఱునట్టు లదిగో, ఉద
యాంచల సానువుల్ రుచి
స్ఫారములయ్యె ! నీ మనసు పట్టిన
రాగమె తోఁచె నేమొ ది
క్తీరము లందు ; మేల్ముసుఁగుఁ దీసి
యుషాసతి పల్కరించు శృం
గారము లేమిటే ? చెవులు కన్నులు
గా వినుచున్న దానవే !

ప్రేమారాధన కోసమే చివురు
మోవిన్ మొల్కలెత్తించు లీ
లా మాధుర్య రసాంచిత ప్రియ మనో
హ్లాదాను సంధాన సం

ఖ్యా మేయమ్ములు, సుస్మితమ్ములు, రస
జ్ఞాళిన్ మహామోహ నాం
ధమధ్యమ్మునఁ ద్రోసి జాఱవిడుచున్
ప్రేమార్ణవజ్జీవనీ!

అవతరించె ప్రియుండు, ఉద్యన్మనోహ
రాకృతిఁ; దపస్సు పండెంగదమ్మ! ఎచటి
ప్రణయ బంధమ్ములో! మిన్ను వదలనట్టి
రవియుఁ, గొలఁకుఁ గదలని నీరజలతాంగి!

# సుభాషితము

ఏమోయీ, నాగర, మన
లోకమునకమరాటము సుమరా! తెలుపంగా వల దీ
సామాన్య పామరుల, కది
యేమని తెలిపినను నష్టమే లేదు కదా.

రేగిన గాలిపమ్మునకే తెప్పలు
గుప్పున సప్పళించు మే
మే, గగనమ్ము దమ్ము విలపించంగ
దేశముకాని దేశ మూ
రేగుచుఁ బుట్టిపుట్టి నెలవింతయుఁ
జూపక సేయకుండ, ని
లోగున నెన్నియో యుగములన్
నాకలించుచు నున్నవాఁడవే!

ఎవఁడోయీ, నిను నాజ్ఞ సేయఁగల వాఁ
డిన్నాళ్ళు? నీకంత తేఁ
కువ లేకున్నది గాక, బెగ్గటిలి
గగ్గోలొంది యువ్వెత్తు నె
ల్లవలోనం దలముక్కలై గడియలో
లోకమ్ము లల్లాడు; ని
క్కువ మీ వాక్కు పదమ్ము మూఁపునకుఁ
గోర్కుల్ సాఁగ సాగించినన్.

నిన్నుం గన్న నెడంద జాలి వొడమున్!
నిర్వీర్యుఁ డెవ్వండో త్రా
నన్నైనన్ సహించియుండఁ దగుఁ
గానీ, సత్త్వసంపన్న, నీ
కున్నే లోటది? ఎవ్వఁ డడ్డఁ గలఁడో
యుప్పొంగుమా మాత! మీ
మన్నున్ మిన్నులు గూడు చోట
నివసింపన్ నీకు ప్రారబ్ధమే?

ఏ నాఁ డీచెఱ వీడి రాఁ గలుగు
దోయీ! వేఁడి కన్నీళ్ళతో
ఈ నీ జీవనమెల్ల యుప్పరిసి పోయెన్ ;
ఎంతగా నీవు లో
లోసం ఘూర్ణిలినం బ్రయోజనము
పోల్లుం గాక, పై పెచ్చు నీ
నానా దుస్థితి మూలముం దలఁచు
కొంటన్ గుండె నీరయ్యెనో!

వెలఁ బెట్టించిన గవ్వసేయని మహా
విద్వాంసులే నేఁడు ర
చ్చలలోసం దలలెత్తినారు ; జగ
మిచ్ఛా వ్యాపృతిన్ మీఱి మే
రలఁ, గొమ్ముల్ మొలిపించుకొన్న,
దకటా! రత్నాకరుం డన్న కీ
ర్తులు మ్రోయించిన నీవె కాల్గదల
వేదో మున్ననున్నట్లుగా.

దొరకిన తావుకై నిలువు దోఁపిడి
యిత్తురు, పుంతత్రోవల
బ్బురముగఁ జేలలోఁ గలసిపోయి
సుఖమ్ముగ నున్నవన్న నె
వ్వరు మడిగట్టియుండి రిదె పల్కుము
ప్రేల్మడువంగఁ; దేరగా
దొరకినఁ బోవనీయరు గదోయి,
తటస్థుల మాక్రమింపునా!

అదియె ప్రపంచ ధర్మమగునయ్య,
మహామహు లెల్ల నీతి కో
విదులె, పరాయివారిఁ జదివించెడిచోఁ
దమపట్ల నెప్పుడే
య్యది యనుకూలమో అరయు
నట్టిరె, మాయజగమ్మునందు వా
రిదె కలపేరు; నీవలె వరించిన
పీఠము వీడకుందు రే?

ఎవఁడో కలఁడు దేవుఁడని యింతకు
జంకెదవేమొ, తెల్వితక్కువయని యెందఱెందఱినొ కోరిన
వారిన సాక్ష్యమిత్తు; మానవులము మేమె నమ్మమనినన్
భయమేటికి నీకు? ఉన్నచో
నెవరికి లెక్క? పిచ్చివిను మింతకు
దేవుని గీవునిన్ సఖా!

కాలము మాఱిపోయినది కాఁగల
వారికి నేఁడు రోజు, లే
గోలయులేక యుండ మనుకొన్నది
సాఁగదు; లెమ్ము! నేఁటి కీ
వేల యతిక్రమింపగదనే, గుడు
లెక్కిన కాళ్ళకింత సం
చాలనమున్ ఘటింపుము, విచారము
సేయఁగ వచ్చుఁ బిమ్మటన్.

నీ దరినుండి సంజ పయనించెడి

వేళల హోరు మించు నా

పాదము లంటి పోయితివి, బాగు

పడం గలవంచు నెంచి నే

నేదియుఁ గోర కూరక వచించితి

పున్నె మటంచు; నచ్చినం

గాదనకుండ సేయు మఱుగాని

యెడన్ వినిపింప కేరికిన్.

లోక మిది పలుగాకి, చీకాకు పఱచు,

కోరి చూడ లే దొరుఁడు బాగుపడు చున్న;

నీ శుభము నెంచి చెప్పితి, నీవు తెలియ

నేరకుండిన నాకేమి? నీను కర్త!

ఎవఁడో కలండు దేవుఁడని యింతకు
జంకెదవేమొ, తెల్వో త
క్కువయని యెందఱెందఱినో కోరిన
వారిన సాక్ష్యమిత్తు ; మా
నవులము మేమె నమ్మమనినన్
భయమేటికి నీకు ? ఉన్నచో
నెవరికి లెక్క ? పిచ్చివిను మింతకు
దేవుని గీవునిన్ సఖా !

కాలము మాఱిపోయినది కాగల
వారికి నేఁడు రోజు, లే
గోలయు లేక యుండ మనుకొన్నది
సాఁగదు ; లెమ్ము ! నేఁటి కీ
వేల యతిక్రమింపగదవే, గుడు
లెక్కిన కాళ్ళకింత సం
చాలనమున్ ఘటింపుము, విచారము
సేయఁగ వచ్చుఁ బిమ్మటన్.

నీ దరినుండి సంజ పయనించెడి
వేళల హోరు మించు నా
పాదము లంటి పోయితివి, బాగు
పడం గలవంచు నెంచి నే
నేదియుఁ గోర కూరకె వచించితి
పున్నె మటంచు; నచ్చినం
గాదనకుండ సేయు మటుగాని
యెడన్ వినిపింప కేరికిన్.

లోక మిది పలుగాకి, చీకాకు వఱచు,
కోరి చూడ లే దొరుఁడు బాగుపడు చున్న;
నీ శుభము నెంచి చెప్పితి, నీవు తెలియ
నేరకుండిన నాకేమి? నీవు కర్త !

# రేరాణి

ఈ తెలిమబ్బు గుంపు సవరించిన
          రవ్వల గద్దెపైనఁ గొ
ల్వై తోఁగ కన్నెలన్ వలపు లార్చెడి
          చల్లని కన్ను సన్నలన్
చాతురిఁ బిల్చు సోయగఁపు జాబిలి
          సవ్వులలోన జాఱి నీ
లేఁత యెడందలోఁ బడి పరిమళముల్
          చిలికించునే సుధల్ !

వెన్నెల తేట వెల్లువలు విశ్వము
          నిండిన యీ నిశీథమం
దున్నమితాస్యవై ముసరుచున్న
          కుమార సమీర పాళికిన్

మన్నన కుబ్బిపోయి కల మాధురి
నంతయు దోఁచియిత్తు వో
క్రొన్నన, మేలితావి యెదకుం బరు
వయ్యె నె? ఎంతపిచ్చివే!

అల్లనఁ బిల్లగాడ్పులకు నాకుల
దాఁగిలి మూఁతలాడు నీ
చల్లని రేకులన్ మధువు జాల్కొనఁ
దావులఁ బిక్కటిల్లి రే
యెల్లను బుల్కరించె; మధురించిన
నీ చిఱు జీవితమ్ము నే
పల్లవపాణి వేణిపయిఁ బ్రాఁకగ
నింతకు దాఁచి పెట్టితో!

జగతి ముంచెత్తినట్టి జ్యోత్స్నాస్రవంతిఁ
దేలి యాడెడి నీహోని తేనె బుగ్గ
ఒరసి కొని పోయి గంధబంధురములయ్యె
మంద సంచారముల్ మధుమారుతములు.

ఎన్నికఁ గన్న తావిఁ దులకించిన
నీ నగుమోము సొంపు, లోఁ
గొన్నది పుష్పసంచయముఁ; గోరిక
లూరగ నిన్నుగన్న ఏ
యన్నుల మిన్న మిన్నగొను నల్లనఁ
గేల్వాలిఁ బెట్టుకుండ ? ఔ
నన్నది సుమ్ము నీదగు నొయ్యారపుఁ
బుట్టుక, ఓ హాసన్ముఖీ.

రమణి వాల్జడఁ గుల్కెదో ప్రణయమధుర
హృదయులకుఁ జిక్కె ? ఆ పరమేశ్వ రాంతి
కమును బడయుదో భక్తుల కరము వట్టి ?
ఇహ పరమ్ములయందు నీ కేదిగలదో !

# చుక్క

తాలిమిఁ బట్టుఁ దప్పి, పరదాలయి
కప్పిన నీలిమబ్బు బం
దాలను ద్రోచి వచ్చి, యెడదం బెన
వైచిన రాగదీప్తులం
గ్రోలిన నీ కటాక్షములలోఁ దళుకుల్
గురిపింతు వీ యనం
తాలయవీథి; వ్యర్థమిది యాతఁడు
లేని యమాస చీఁకటిన్.

కాటుకఁ బుక్కిలించి మసకల్
ముసుఁగుల్ గొనియున్న యీ నభో
వాటికఁ బ్రాణముల్ కనులఁ బట్టె
నిరీక్షణాలోన; అతఁడే

పాటున దగ్గఱించి చలువల్
విదిలించెడి మొల్కనవ్వు ప
న్నీటఁ గరంచు నంచు గమనించెద
వెంతటి ముద్దరాలవే!

తెలియవు గాని, నీవు పలుతెన్నుల
నాతనిఁ గాచియున్నఁ గ
ల్వాల పయి మోజు మిక్కుటము వానికి
చక్కని వాఁడె యైననున్
నెలనెల గండ, మట్టి మగనిం బడి
మాటికి దేవురించినం
గలదె ఫలమ్ము? నీ మనసు గల్గిన
వాని వరింపు మన్యునిన్.

వలపు నిండిన రొండఁద మబ్బుల మఱుంగు
జిక్కుకొననేల? చక్కనిచుక్క; వవని
నెందఱెందఱో కలరు ప్రేమించు వారు,
ప్రకృతి శోభావిలాస లాలసులు కవులు.

# తుంపరలు

నీ చిఱుమోము సొంపు గమనించిన
సంజల, నా యెడంద యం
దేచిన భావసంచయము లిట్టుల
మై కనుపట్టుఁ; జల్వాలం
దాఁచిన దక్షిణానిల మొనర్చెడి
యూఁడిగ మిచ్చమెచ్చి నీ
చూచిన సోగచూపులకుఁ జొక్కిన
దీ ఋతులక్ష్మి, మల్లికా!

* * *

ఎలదోఁటన్ జెలువంపు మల్లియనుగా
నేఁ బుట్టియున్నన్, వధూ
విలసద్దీర్ఘ ఘనీల వేణి పయి
నువ్విల్లూరు పూగుత్తి మె

గ్గలలో నొక్కటినై, కపోలములు
సింగారించుచున్ నర్తన
మ్ములు గావించెడి రాళ్లలోలకుల
దీప్తుల్ గప్పు రంజిల్లెదన్.

*    *    *

వలపుల ముమ్మరించి చలువల్
జిగి తళ్కులు గుప్పి ముచ్చటల్
గొలుపుచుఁ జెల్వపుం గొలనులో
విహరించుచుఁ దేలు : సారసో
త్పలములు గావు; మిట్టిపడు వాలుగ
చేఁపలు గావు; అందముల్
జిలికెడు నవ్వియా సహచరీ
నయనమ్ములు సుమ్ము నెచ్చెలీ!

*    *    *

కూరుకు లేని జవ్వనపుఁ గోరిక
లే యవతార మెత్తి శృం
గారముఁ గన్నవో యన ముఖమ్మున
మూఁగెస లాడు ముంగురుల్

దేరగ మాటి మాటికి నదే
పనిగా స్పృశియించి, మన్మనో
హారిణి కింపు నింపు మలయానిల,
నీది యదృష్టమన్నచో!

*        *        *

ఆగతి నంతు ముట్టని విహాయస
వీధుల లోన మెల్లగా
సాగుచు నుంటి క్రొత్త యభిసారిక
య, ట్లదికాద పోని, ప్రే
మాగమ వేత్త వేఱొక మహా
రసికుం డెవఁడేని పంపఁగా
నేగుచు నుంటి వేమొ హృద
యేశ్వరికిం గుశలమ్ము దెల్పఁగా!

*        *        *

"క్రమ్మఱ వత్తు" నంచుఁ జెలికాఁడు
మధుప్రియుఁ డానఁగొన్న మా
త్రమ్మున నమ్మి చేతికిని దక్కని
యాతని - చూతమిద్ది కా

ని - మ్మని పోవనీవలెను; నెమ్మది

నీ దరినున్న మేలి కా

లమ్మున రేకులన్ విచికిలా,

బలవంతమునన్ బిగింపుమా!

* * *

కల మన సిచ్చినట్టి జతగాఁడని

యెంచి, శశాంకమూర్తి రా

కలకయి చిన్ని కల్వపువు కన్నులు

కాయలుగాయఁ జూచి యూ

ర్పుల నిశిఁ ద్రోసి ప్రుచ్చె; నెనరుం

గలవాఁడె హితుండు కాని, లో

కుల తరహా తెలుంగనిది, గోల;

అమాస స్మరింప దయ్యెఁగా!

* * *

అతి పిపాసాకు లాత్మ, కృశాంగియయ్యెఁ

దొలకరి మనమ్ము లాగ మిన్నులను గాంచు

నకట! చాతకి తనదప్పి యార్చుకొనఁగ,

నీళ్లు కఱ వయ్యెనే ధరణీ తలాన!

# సాకీ!

పూచిన గున్నమావి నలవోకగఁ
జుట్టిన యీ లతా కుమా
రీ చరణమ్ము లంటి యలరించిన
తెల్లని గడ్డి పూలలో
దాఁచెను దేవుఁడే మధువుఁ, దద్రస
లుబ్ధుల కోస; మింక సా
కీ, చషకమ్ము నిండఁ గొని యీఁ గదె
కెంపులు గ్రక్కు మోవికిన్ !

ఆసలు నిండు నవ్వుల నొయ్యారముగా
నడి మింటికిన్ సుధా
వాసిత మూర్తి చేరెఁ; జలువల్
దిగ మ్రింగిన పైరుఁగాలి నా

కోసమె వీచు; జాలమునకున్
సమయ మ్మిది కాదు సుమ్ము! ద్రా
క్షాసవ పాత్ర వేగ సకియా,
కొనిరమ్ము మఱొక్క సారికిన్!

నిక్కువ; మీ సమస్త ధరణీ
వలయమ్మున నింక దేనిపైఁ
జిక్కదు లేశ మీయెడఁద; చిక్కని
ద్రాక్ష రసాయనమ్ము నం,
జక్కదనమ్మునన్ వయసు సంపద
నెన్నికఁ గన్న నీయెడం
దక్కిన; ఓ సుధామధురదర్శని,
నీ చరణమ్ము లానసూ!

వఱువాతం జలిగాడ్పులన్ నిదుర
విప్పారంగఁ బుష్పాళ్లతోఁ
గరుడుల్ కట్టిన క్రొత్త తేని యల
సింగారించు కొంచున్ లతాం



'కోరిక దీర............సుహృద్వతీ?'

తర సౌధమ్ములఁ గుల్కు పూల చెలులన్
సంచారముల్ బుచ్చు బం
భరుఁడున్ నేనె యెఱింగి నారము చెలీ,
మాధ్వీర సౌచిత్యముల్ !

కోరికదీర మద్యమును గ్రోలి
సమస్తము విస్మరించి, యె
వ్వారల కందరాని యనవద్య
సమాధి మునింగి నీ యొడిం
గూరుకు నందు వేళ, బ్రదుకుం
దొఱఁగంగఁ దలంపువుట్టె; నే
తీఱని పున్నెపుం గలిమిఁ దీఱు
మనోరథముల్ సుహృద్వతీ ?

భూములనెల్ల నేలిన విభుల్
శయనించిరి మంటిలోన; ఏ
దీమహి శాశ్వతమ్మనునదించుక ?
ప్రమోదములునుం దలిర్చు నీ

యామినిఁ జేతులార విడునట్టివి
వ్యర్థపు జీవనాలు! సా
కీ, మధుపాత్రఁ దె; మ్మిదిగో కేల్!
మన కన్యులతోఁ బనేమిటన్?

ముదిరిన కొద్దియున్ వెగటు పుట్టుచు
నున్నది యీ జగమ్ము! 'నే
బ్రదికిన యన్నినాళ్లే; యెటువంటి
విచారము లేక హాయి నీ
వదనము చూచుచున్ మధువు వారకఁ
గ్రోలెద'నంచు మొన్న నే
వలదని బాసఁ జేసికొని వచ్చితి
నో చలదభ్రకైశికా.

పడయుము శాంతి యీ మధుపిపాస
యొకింత; రవంత యేనియుం
బడలిక వోక పాత్రపయి పాత్రగఁ
జేతికి నందనిమ్ము! ఒ

క్రుడనయి చూఱఁగొంపును సుఖ

మ్మది; నీ ఋణ ముంచు

యడుగుల దుమ్ము రాల్తు, చెలియా,

వెలితీయని తీయ నూర్పులన్ !

వినతఘనాశ్రయ, మ్మచల విభ్రమ

కారణ మీసుధా నికే

తనము, పయోధి; సర్వ విబుధ

ప్రియమోహన మూర్తి వీవు, మో

హినివిల; సత్పథప్రియుల మేము,

సుధాంధుల; మింక నేల ప్రాఁ

తను వడి సన్నగిల్లిన కథల్ స్మరి

యింప, సుధాప్రదాయినీ !

పట్టిన పానపాత్ర కెడబాటిడకే

ప్రియురాలిఁ గౌఁగిటన్

బెట్టుచు, మాదృశుల్ సరసవృత్తులు

కండ్లరమోడ్చి హాయి నూఁ

కొట్టగ జోలబాడి బ్రమకుల్
మఱపించెడి కోకిలమ్మకుం
జిట్టి గళమ్ములో నెవఁడు చిందెనొ
యీ మధువుం బ్రియంవదా!

స్థిరమయి నిల్చు నా మధుర జీవన
కావ్యము నభ్యసించు స
త్పురుషులు, కాలవార్ధిఁ జనిపోయిన
నిన్నను, లోకదృష్టిలో
నెఱుకకు రాక ముందవతరించెడి
రేపుఁ ద్యజించి, నేఁడె సం
స్మరణ మొనర్చి, మూాల పురుషస్థితి
నన్ను భజింపరే, చెలీ?

తరుణి, నీమోవి తేనెలం దరుచి లేక
సరసమగు పానపాత్రకుఁ గఱవు రాక
బ్రదికి యున్నంత కీ యనుభవము పోక
జరుగుచో పాడు లోక మక్కఱయె లేదు!

# చందమామ

కలువపువ్వులకుఁ జక్కిలిగింతఁ బొసగించి
కొసరి మాటికి నవ్వుకొనుచు మురిసి
వలగొన్న మబ్బు పిల్లలఁ గూడి వేడుక
తోడ దాఁగురు మూఁతలాడి యలసి
తళుకుఁ జుక్కల కన్నుగిలుపులఁ గడగంట
విడిసిన చిఱునవ్వు పొడల కడరి
పరువెత్తు మున్నీటి తరఁగ గుఱ్ఱాల స
వారీ యొనర్చు బింబమున కుబ్బి

చలువవెన్నెల రేక పిసాళి వలపు
నవ్వు కెరటాల తియ్యందనమ్ములోన
ఈసమస్త జగమ్ము ముంచెత్తి విడిచి
చదలఁ గొలువుండె నెఱజోదు చందమామ.

చల్లని చూపుకోపు ; విరజాజులు
పూయు సుధాస్మితమ్ము; సం
ఫుల్ల మనోహరాకృతి; అపూర్వ
కళారుచిరాంశుమాల ; వి
ద్యుల్లతికాపరష్కృత సముజ్జ్వల దీప్తి,
ఋభానురక్తి; ని
న్నెల్ల వరించి వచ్చెను గదే, నెల
నాఁడె, పయోధిచంద్రమా !

కడలికిఁ గూర్చు బిడ్డఁడవు, కల్మి
పొలంతుక మెచ్చులందు త
మ్ముఁడవు, త్రివిక్రమప్రభుని ముద్దు
మఱందివి, అష్టమూర్తి క్రొ
మ్ముడిఁ గయిసేసుకొన్న విరిమొగ్గవు,
కాముని మేనమామ వే
ర్పడగ జగమ్ము మామ వవురా!
ఒకపాటివె నీయదృష్టముల్ !

గోరువెచ్చ వెన్నెలలు చకోరమునకు
అమరపాళికి నిత్య తుష్టాన్నదాన
మెవరు సమకూర్తు రమృతాత్ములింక? నిను వో
లంగి తెల్లవాలును కువలయము బ్రదుకు!

చుక్కల చందమామ, సొగసుల్
దిగవోసెడి నవ్వు క్రొవ్విరుల్
రెక్కలువిచ్చి చల్వలలరింప
వసుంధరఁ జూడలేని యు
మ్మక్కలు ఆడిపోసికొని రక్కట!
వారల దృష్టిదోషముల్
దక్కినఁ జిక్కదే నెలనెలన్?
జగతిన్ సహింరా కృతజ్ఞతల్!

ఎవ్వ రేమాడుకొన్న నీ కేమికొదవ?
కువలయములర్చు చలువలఁ గొఱఁతపారయ,
దేమి గాకున్న సతుల నెమ్మోములకును
సాటిచెప్పెడి కవుల నేస్తములుగలవు!

# పూ ల మా ల

చల్లని వేళఁ, దావి వెదజల్లెడి
యీ తెలి మల్లె మొగ్గ ల
ల్లల్లన మాలఁ గూర్చి, సకియా,
చిఱునవ్వులు తెచ్చికొందు రం
జిల్లిన మోవికిన్ ! హృదయసీమను
మున్నను కోక యవ్వో యు
త్ఫుల్లము లయ్యె, నే మధురఁపుం
దలఁపుల్ దమి సిగ్గు రేఁపుచున్ ?

మెత్తని చేతఁ బట్టుకొని మొల్పు
దగన్ సవరించి, వాసనల్
గుత్త గొనంగ నత్తరువులుం జిలికించి,
విలాసినీ, సమా

యత్త మొసర్చినావు హృదయంగమ
భంగిమ ; డెందమందు రే
కెత్తిన ప్రేమవాంఛ ముకుళించిన
కన్నులఁ బిచ్చలించెనే !

కోమలి, తొంగిచూచె నడుగో !
నెలబాలుఁడు, నీ యలౌకిక
ప్రేమరసార్ద్ర భావలహరీ
విచలన్నయనోత్పలమ్ములన్ .
ఆమొయి నేటికే దశదిశాలయ
పంక్తుల వీక్షణస్రజ
స్తోమములన్ రచించెదవు ?
చూపవె నీయెదలోనిచోద్యముల్ !

పెఱిగిన తారలట్లు మదిఁ బెంపగు
నారట ; మల్కుడై నచోఁ
దిరిగ నిగుడ్డు చూపులను దేపకు
తేపకు, నీ నిరీక్షలో

నిరవగు నోము నోఁచుకొని నే
నవమోహనముగ్ధమూర్తి? వాఁ
డెఱుఁగఁడో యేమొకాని, యిటు లింతకు
టెక్కులతోడ వ్రాలఁడే!

కమ్మని యూర్పుగాడ్పులకుఁ గందిన
నీ నగుమోవి నేల వ్య
ర్థమ్ముగ మూఁగనోములకుఁ దార్ప?
అదే కనుచుండె వీణె, గా
త్రమ్మున మేళవించుచు సుధల్
విరియం బలికింపు ప్రేమ గీ
తమ్ముల, నే కుమారపృషదశ్వుఁ డో
తాఁ జెవిఁజేర్చు వానికిన్.

పుష్పాళ్ళఁ దేనెలోఁ బొరలించి వాయు కి
శోరమ్ము లందిచ్చు సూఁడిదలును
చిగురు మేఁతల గొంతు వగరెక్కఁ గలకంఠ
మాలపించెడి ప్రాఁత యేలపాట

తెలినీట నోలాడి తేలాడు తొగకన్నెఁ
బిలువఁగాఁ జుక్కల తళుకుసైగ
వలపుల గుప్పి పచ్చలమేడ రేరాణి
పోఁత బోయుచున్న లేఁతనవ్వు

జిలుఁగురంగుల చీరలఁ గులుకులొలుక
నాకు చిలుకలు నెఱపు లాస్యమ్ముఁగలసి,
అతనియందు నిబద్ధమౌ నఖిలదృష్టి
దోఁచుకొనఁ జూచుపోలికఁ దోఁచు నబల !

ఊరిన రాగమాధురుల నుబ్బిన
నీ విమలంపు డెంద మం
దేటిన కోర్కులం బరిమళింపఁగఁ
గ్రుచ్చిన లీల మల్లికా
హారముఁ గూర్చి యాతఁడు ప్రియం
పడునట్టు లలంకరింపఁగాఁ
గోరికపోలు ! ధన్యుఁడె యగున్,
అతఁడీప్రణయార్చనమ్మునన్ !

తెలియఁగవచ్చె నీ మనసు తెల్లము
గాఁ; గను సన్నలందు వ
ర్తిలు మగఁడెంతయోనిఁ దరితీపుల
కూరిమి నించుచుండ ని
చ్చలు ; వలపుందువారమున
సంతసమే పనిగాఁగ నుందు, వెం
దులకయి యింతతొందర ! యిదో,
యిఁగ వచ్చెడి వేళయయ్యెనే !

రేకురేకునఁ దలఁపులు ప్రాఁకులాఁడ
బువ్వుపువ్వున వలపులు నివ్వటిల్లఁ
గూరిచిన మాల్య మనుభవ దూరమగునె ?
అదిగో, కాలిచప్పుడు! పోదునమ్మ! శుభము!



‘ఈతిమిరావగుంఠనము.....తటిన్నటీ !’

# మెఱుపు

ఈ తిమిరావగుంఠనము లించుక
యించుక దించుచున్, సుధా
శీతల మందహాస పరిషిక్త
విలోల విలోచనోన్మిషత్
జ్యోతులతో దిగంతముల నొక్క
పరిన్ వెలిగించుచుండి, ని
ర్భీతిఁ జరింతు; వింత వివరింపుము
నీ కథ లో తటిన్నటీ!

జలదాంతఃపుర కేళివాసముల
లాస్యశ్రీపదన్యాసముల్
పలుమా రభ్యసనమ్ము సల్పు దివిష
ద్బాలామణీ, నీ తనూ

విలసత్కాంతి విభావిలాసముల
నువ్విళ్లూరు డెందమ్ముతోఁ
గలయం జూతుము, కాని, పాంథహృదయ
క్వాథమ్ము లా నృత్యముల్ !

చెలువారన్ సుర లెల్ల రాగడప
కుర్చీలందుఁ గొల్వుండ, బల్
మెలపుల్ మై జిగి సొంపుఁ జూపి సభ
వారిన్ రక్తి గట్టింతు ; మ
ద్దెలకాఁ డెవ్వఁడపస్వరమ్ములను
బృథ్వీగోళ మూఁగించు ? సే
ర్పులకుం దగ్గ మఱొక్కనిన్ వెదకి
కీర్తుల్ వ్రాయు దిగ్భిత్తులన్.

కలదొక వార్త నిన్నడుగఁగా
గమకింతు, నెఱింగియున్నచోఁ
బలుకుము నిల్చి, మావలపు పం
టకు దెచ్చిన బిడ్డ లిద్ద ఱా

త్మలను వగల్ రగుల్కొలిపి మ
బ్బుల మాటయినారు; నీకు దా
రుల నెప్పుడైనఁ గన్పడుదురో ?
మము దల్తురో ? ఓ క్షణప్రభా !

"పనిఁగొన కూరకే తిరుగుఁ బా
టొసరించుచు మబ్బుగుజ్జముల్
గొనగొన లాడఁ, గొట్టు తళుకుం
గొరడా మెఱు పద్ది యా మహేం
ద్రుని" దనియందురే : ఉబుసు
దోఁపమికిన్ ముసలమ్మలాడు వా
ర్తను వెలువడ్డ పుక్కిటిపురాణము
కాదు గదా తటిల్లతా ?

ఏమయినఁ గాని, నీరూపు నా మనమ్ము
నింపుకొన్నది ; సౌదామినీ, నిజాన
కింతయో అంతయో హృదయేశ్వరికిని
పోటి వచ్చుట నయనప్రచాలనముల.

# తేఁటి బోటి

ఏమే భ్రమరాంగన, యి
ట్లీ మెయిఁ దిరుగాడుచుంటి వేటికె! ప్రణయ
శ్రీమహితుఁడు, ప్రాణేశ్వరుఁ
డేమే, పెడబాసి చనియెనే నుడువఁగదే?

ఎక్కడవాఁడె! యింత బులిపింపులఁ
బుచ్చెడి మాయకాఁడు; ప్రొ
ద్దెక్కక మున్నె లేచి పని యేమొ
మునింగిన తీవిఁ బూవు ట
మ్మెక్కలఁ జేరి, యిచ్చకము లాడుచుఁ
గాలముఁ ద్రోసి పుచ్చు, నీ
టెక్కరి మాయదారుల తుటారిని
నే నెటు గట్టికొంటినే!

అప్పా ! వచింప సిగ్గు ; అదియూ
మరియాద ? కులాని కంతకున్
రవ్వను తెచ్చు పోకిళ్ళు రా ? రాత్రియుం
బవలంచు లేదె ! యి
ట్లివ్విధి రామరామ ! ! చరియించుట
యించునె నీకుఁ గూడ ? ఆ
పువ్వులు రాలిపోను ! తలఁపుం
గానఁడేమి రవంత నీవెడన్ !

ఏటికి ! ముద్దరాల, వతఁడే తన
మాటలు నిల్ప లేడు; ఈ
పాటికిఁ జాలులే ! వెదకి వానికి
వేసరి పోయినావు ! ఆ
లాటి మహా సురూప సువిలాసి
లభింపక పోడు ! తేఁటి బో
టీ, టకటాంకుకూరిమి నటించెడి
వారలతోఁ బనేమిటే !

తూరుపు తెల్లవాటినది దొట్టి,
చెలీ, మునిమాపు దన్క సం
చారము, లింటి యాబిడ విచారము
దూరము ; వాడవాడ సిం
గారపు టుత్సవమ్ములు ! బికారి
మగం డికచాలు ! ఏల క
న్నీ రొలికింతు వింతయు గణింపని
యా వెడచెల్మి సేతకున్ ?

ఓపిక యేది కాల్ నిలిపియుంచి
సుఖింపఁగ నింటిపట్టునం ?
దీ పరువంపు నీ వయసు కేది
సమానము ? రేపువిచ్చి యూ
మాపున వాడిపోవుచు దుమారము
దోఁగెడి పాలుపూవులే
తీపులు గూర్చువానికి ; సతీ,
అతఁ డీవలపే యెఱుంగఁడే !

ఇంటనె కాదు పో, నిముసమెచ్చటఁ
బాదము మోప! డొక్క వా
ల్గంటియె కాదు, రోజునకు లక్షలు,
కోటులు, నర్బుదాలు మి
న్నంటులు! చూడ మీ మమత లా
మొనగానికిఁ జెల్లెఁగాక! యి
ట్లంటియు నంటకుండఁ దిరుగాడుట
యే మతమేమొ వానికిన్!

ఇంతకు నీ వెఱుంగ వనియే
తలపోసెద: వీథిఁబడ్డ నీ
మంతిను లిందఱుండ, మతిమాలిన
సేఁతలు గాక, పద్మినిన్
జింతన సేయునే? బ్రదికె నీదగు
తాళిబలాన, భూమిపై
నింతకు నూకలున్నవి, చెలీ,
యినుఁ డన్న మహాప్రచండుఁడే!

పాయని యీ వియోగమునఁ బాపము !
సామంయినావు నీవు ; మీ
యాయనతోడి చెల్మి మలయానిల
నందనుఁ డప్పుడప్పు డా
ప్యాయన మేర్పడం దిరుగు, వాఁ
డగుపించిన వానిజాడ లం
దీయను వచ్చునెట్లో ; యెఱిఁగించితి
నా యెఱిఁగున్న సంగతిన్.

*            *            *

అమ్మ, నిజాన కాతఁ డెడమై చని
నప్పుడు పట్టరాని క్రో
ధమ్మున, నున్నబంధ మెడఁదన్
దెగ తెంపులు సేసుకొంచుఁ గా
నిమ్ము, హఠాత్తుగా నెదురనిల్చిన
వేళల నే నెఱుంగకే
పొమ్మసిలున్ మనమ్ము ; ఒడిఁ
జొచ్చును మేను; ముఖమ్ము ముద్దిడున్ !

# సాఫల్యము

ఎవరు వారు : మేలి వలపు లీనుచుండి,
కన్పడక యాకు మఱుఁగులం గదలి మెదలి,
అమృతము జిల్కు వెన్నెల యందు, నీ వ
నమ్ము నల నందనోపవన మొనరుతురు ?

లోకము లోకమే నిదురలోన
మునింగిన యిట్టివేళ యం
దేకతమున్న యా మనుజుఁ డెవ్వఁడె ?
ఏమి పరీక్షసేయు ? నో

హో ! కవివోలె కన్బడుచు నుండెన !
ఎంతటి భాగ్యశాలివే !
నీకు లభించినట్టి తరినిన్ వృథ
సేయకు పువ్వుఁబోఁడిరో !

పడఁతుక, నీవు భాగ్యములు పండిన,
వాతఁడు చక్రవర్తులం
గడనకుఁ దేను, నిన్ వలచి గాటపు
కూరిమి నింతదన్క న
క్కడ నిలుచుండి నీ సొగసుఁ, గన్నులఁ
దూఁచెడిఁ, జాలుఁజాలు! నీ
ముడి విడినట్టి క్రొవ్వాలపుఁ బోఁడిమికిన్
సఫలత్వ మబ్బెఁ బో!

అతఁడె తల్చుకొన్నఁ గవితామృత
వాహిని నోలలార్చి; భూ
మీతలి నీ యశస్స్ఫురణ మించఁగ
నక్షరరూప మిచ్చి, వి
ఖ్యాతము సేయఁజాలుఁ; దెఱవా,
తెరవాఱిన మూకు జొంపపున్
మూఁతలు మాని, మానితవిముగ్ధ
శుభాకృతిఁ బైటఁ బెట్టుమా!

ఇన్ని సుమమ్ములుండఁ దరుణీ,
వరణీయ వటంచు నెంచి ని
న్నెన్నినవాఁడు ; వాడు టనుటే
తలపెట్టని కీర్తిగంధముల్
మిన్నులఁ బ్రాకు, నేఁటికి సుమీ
తరియించితి పుట్టినందు ; కే
మన్నను జప్పమాటలు ! నిరర్థకముల్
గద మా చరిత్రముల్ !

వలపు హెచ్చిన నీ నిండువయసు సొగసు
చూఱలాడఁగఁ దలచి కాచుకొని యున్న
మధురమూర్తి అయ్యనిలకుమారకుండు
ఎత్తి వచ్చిన కైతవాకృతియొ, అతఁడు !

# జిన దేవుఁడు

ఏమహాత్మా, నృపనందనా, జగము
హాయిం దేలి యోలాడు, ని
ద్రా మాధుర్యము సందుఁ గందెలియకే;
తారాపథమ్మున్ నిశా
శ్యామారత్నము కేశపాశముల
నాచ్ఛాదించె; సత్పుత్ర తే
జోమాంద్యమ్మును బోలి తేపకును
వాల్ జూపుల్ ప్రసారింతువే!

అదిగో; నీ ప్రణయాధినేత్రి, సతి:
స్వప్నానందసౌభాగ్య సం
పద నుయ్యాలల నూఁగి నవ్వకొను!
నీపై నెంతగా మక్కువల్

పద నెక్కించినవో కనుల్ చెలువు
ఱెప్పల్ మూర్తలై యున్న ; నె
మ్మది నీ రూపముఁ గాంచి సిగ్గుఁ గొనఁ
జెమ్మల్ దేర నుంజెక్కులున్ !

ముద్దుల మూటఁగట్టు నగుమోమునఁ
దల్లి పయంటఁ ద్రోయుచున్
సద్దుఁ దొలంగి రొమ్మునకుఁ జల్లని
చేతులు సాచుచున్న యా
నిద్దఁపు మేల్కడాని పసినిగ్గుల
వన్నెలు దేరి యచ్చునం
గ్రుద్దినలీల నిన్నె సరిగొన్న
కుమారకు వైపె చూడవే ?

ఎక్కడ దీ విరాగము ? నరేంద్ర
కుమారక, ప్రాణ మొందుగా
మక్కువఁ బెంచుకొన్న జనమాన్యులు
నీ తలిదండ్రు ; లీవె నా

దిక్కుని చెట్టఁబట్టిన సతీమణి ;
మొన్నటివాఁడు బిడ్డ ; మీఁ
పెక్కుగ నున్న రాజ్యభర మేమి
యొనర్పఁ దలంపు పుట్టెరా ?

ఈ సన్న్యాసము చాలు ! చెల్లినది
నీకే ; కోడె ప్రాయమ్ము సం
దా ; సౌఖ్యమ్ములు కట్టిపెట్టఁగల
పంతమ్ముల్ ? సెబాసయ్య రా
జా ! సాధించెద వే మహార్థములు
కాషాయమ్ముతోఁ ? బోని, వి
శ్వాసమ్ముంచి వచించి పోవఁ దగు
నీ వాహూఁగితో సర్వమున్.

వయసును బిగ్గఁ బట్టి నిలుపం
గలమా ? కలకాల మీ నరా
లయమునఁ బేదజీవి యమృతత్వము
సెందునె ! దీనికింత సం

దియు పడి లేనిపోని వెలితిం
బడ బోక పురాతనంపుఁ ద్రో
వయె గాని వంగడమ్మునకు
వాసి మఱింతగఁ గట్టఁ బెట్టుమా!

అరుగు చున్నావటయ్య! రాజ్యమ్ము విడిచి;
కటికి చీకట్లు; పెనుగాలి, కంటక వన
పథము లవి; యేమి గుండె నిబ్బరము! అపుడె
క్రమ్ము కొన్న వలౌకికప్రభ లయ్యారె!

# సంజప్రొద్దు

చెదరిన ముంగురుల్ చెమట చిత్తడిఁ
జెక్కులనంటు, మట్టియల్
మృదుల రవమ్ములం జెవుల నింపులు
నింపగఁ బచ్చగడ్డి నిం
బదిలఁపు మోపుఁగట్టి తలపై
సవరించి పొలాలగట్ల నె
మ్మదిఁ జనుఁ గాఁపుచిన్నది సుమాళఁపు
పల్లెపదాలు పాడుచున్.

*            *            *

అలమిన సంజ నింటిమొగమై
చనుదెంచెడి యాలమంద త్రో
క్కులఁ బడి లేచు దుమ్ము మెఱుఁగుల్
గొను నల్లని మేనిచాయ నిం



'పడమటికొండ నెత్తములపై......వింతగా !'

పలరగ గొల్లబోయఁ డొకఁ డల్లన

నేగెడిఁ, గ్రొత్తకిఱ్ఱు చె

ప్పుల సడివిన్నఁదల్పుకడఁ బొంచి

కనుంగొను నాలి నెంచుచున్.

*           *           *

పడమటి కొండనెత్తములపై

చిలికించిన కుంకుమంబు, లా

గడపలఁ బిల్లగాలి తరఁగల్ విర

జిమ్మ, షికారుఁద్రిప్పు సం

దడి, మొనమొన్న భూమి జననమ్మును

గొన్న కురంగశాబకం

బడరిన సంతసమ్ము మెయి నారయు

మో మెగనెత్తి వింతగా !

*           *           *

తళుకుల సంతరించుచు లతా

లలితాంగు లొసంగు పూల తె

ప్పల వలపుల్ గుబుల్కొనఁ ద్రపావతి

వోలెఁ బ్రశాంతవృత్తిఁ గొం

డల యడుగంటి చిన్ని కెరటాల
గమించు నదీమతల్లి లో
పలఁ బ్రతిబింబముల్ గని నభమ్మున
మబ్బులు నవ్వులాడెడిన్.

*　　　　　*　　　　　*

పచ్చని మేఁతకై పరుగువాఱిన
మూఁడుకాళ్ల చిన్ని మేఁక లో
నెచ్చిన కోర్కెఁ, గొండకోన కెక్కి
సుఖమ్ముగ మేసి, మందకున్
వచ్చెడు దారిఁ గోలుపడి వందురుటల్
విని, తల్లి త్రోవ క
న్పొచ్చి కనుంగొనుమః బులుఁగు పిల్లలు
వృద్ధ పతంగ దీప్తిలో.

*　　　　　*　　　　　*

ప్రకృతి సకలమ్ము, ఆనందపరతనున్న
యా శుభక్షణమందు నిష్ఠాత్ముఁ డగుచు
నరయుచున్నాఁడు దేనినో తరుణుఁడొకఁడు
జ్ఞానియో; వాఁడు సత్యాన్వీశాను డగునో!

# తరంగిణి

జలదనగాగ్రశృంగముల జాఱిన
  రంగులలో దిగంగణా
మ్ములు కడురక్తిఁ గట్టుచు నపూర్వము
  లయ్యెఁ బ్రభాతలక్ష్మి చూ
పులఁ బులకించి ; కన్ను లరమోడ్చి
  ముఖాబ్జము సోగదేలఁ జం
చల కలగీతికారవళి సాగద
  వెచ్చుటికే తరంగిణీ !

గిరినాథ ప్రథితోత్తమాంగమునఁ
  గోర్కెల్ నిండ జన్మించి, ఊ
ర్వారకం డిగ్గి, గభీరమూర్తి యని యా
  రత్నాకరుం జెట్టఁ బ

ట్ట, రహిం బోవుచు నుంటివేమొ ! వల ;
దా టాటోటురాయందు పె
క్కుర దక్కించుక యుండెడు ముందె ; యిఁక
నీకున్ వారితోఁ బాటిదే !

ప్రభనముతోడనే యొసఁగె భావ
వికాస మొకింత యాజగత్
ప్రభు, వది ; నీ నిసర్గమధురంబగు
జీవన, మొక్కవాని యా
రభటికి బందిగాబ్రదుకు భ్రష్టయి,
స్వేచ్ఛకు స్వస్తిఁజెప్పి, ని
ష్ప్రభవయి పోక యిల్లె సహజ
స్థితినుండు, తరంగసుందరీ !

వ్రాలిన సంజలం దరలివచ్చిన
యచ్ఛపుఁ బైరుగాలి ను
య్యాలల నూఁగు నీచివసనాంచలముల్
సరిదిద్దుకొంచుఁ, జే

ఓలగమున్న సత్కవుల నోమి,
ధరాజనయిత్రి యక్కునం
గ్రాలెడి నీ మనోహరవికస్వర
జీవిత మొండె సార్థమా !

సరసజీవని, నీ సుధా స్తన్యమిచ్చి
సస్యములఁ బెంచి పండించి, జగదనంత
భరణమున జీవగఱ్ఱవై పరఁగఁగలవు ;
నీ బ్రదుకు లోకనిస్తాపునీత మమ్మ !

# మూఁగనోము

"సకియ, యీ మనోహరశరత్సంధ్యలందు,
ఏ ఫలప్రాప్తికై విచలింపనట్టి
దీక్ష, నోములు నోఁతువో తెలియఁబలుకు ;
మతనిఁ జిరజీవిఁగాఁ జేయు వితముగాక !"

"చనవును జూపుచుందువు, చానరో,
మొన్నటిదాఁక ; యింక నా
తనిని వివాహమై సరిగదాఁటును
వత్సర, మప్పుడే మముం
గనియును బల్కరింప ! విది గర్వము !
నాథున కెట్టి భాగ్యముల్
దనరిన మాటలాడఁ దగదా ?
పలుకే గగనంబటె సఖీ !

“దాపునఁజేరి, రాగభరితస్ఫురి
తాతి విలాసనేత్ర వి
క్షేపములన్ నయించి ; మధుశీకర
సేచనసమంజులప్రియా
లాపములం గరంచెడి కళానిధి
నీ పతి వచ్చుచో వ్రతో
ద్యాపనఁజేయఁ జూడవుగ త
త్సుముహూర్తమునన్ సవిస్మృతిన్ !”

“ఆ లలితస్మితానతకటాక్షము
లేటికి ? ఆ కరాంగుళీ
చాలన మేల ? ఆ విముఖసౌహృద
మెందుల ? కా త్రపాభరం
బేలని ? బేల, ముద్దు లొలికించెడి
మోవిఁ దెఱల్చి తేనియల్
జాలుకొనంగ నొక్కనుడి చాలు !
వచింపు శ్రవఃప్రియమ్ముగా !

“కుదురుగఁ జేతఁ గుంకుమఁపుఁ
గ్రొంబరికెన్ ధరియించి, కుచ్చెళుల్
పదములనంటె ముద్దుఁగొనఁ బావడఁ
దాలిచి రాళ్ళవంకిఁ జే
నదుముచు మధ్యమధ్యఁ, దిరుగాడుచు
నుంటివి వాడవాడలన్
ముదితరో, యేమినోము లివి ?
ముక్తసరిన్ వచియింపరాదటే !”

“దిమ్మరి, యెంతకైనఁ దగుదే !
యిటులింత చికాకుఁ జేసినం
గిమ్మనకుండ దీక్షఁ దఱిఁగించక యే
జరిగించుచుంటి” వం
చిమ్మియు నెచ్చెలుల్ కొసరి హేళన
సేయ, మృదుస్మితమ్ము భా
వమ్మొఱిఁగింప సాయపడి, బాలిక,
నీ వ్రతరక్షకయ్యెడిన్.

నోములు నోఁచి కొల్లగ మనోరథముల్
సమకూర్చు కొన్న వా
రీ మహిళామతల్లులు ; తరించిన
వీరి యమోఘసద్వ్రత
స్తోమ విభూతి, లేఁత మనసుం
దడియార్చి కలంచు కోరికల్
లేమ, ఫలించుఁ దత్పదజలేజములం
దలమోపి మ్రొక్కనా !

వలపుం జూపులఁ జిక్కముత్తయిదువల్,
వామాక్షి, నీ నోములం
దిలకింపన్ మనస్సైన మేఘముల
వీధిన్ బారులందీర్చి, పూ
వులజల్లుం గురిపించుచుండి రదె
చూపుల్ నీ పయిం బ్రోచి ! వా
రల లెక్కింపు ; కుమారి, వాతెఱ
తెరల్ దప్పింపకే మెల్పునన్ !

తడయక నిప్పు ద్రోసి పసిబాన,
జయం బిది యీ పరీక్షలోఁ
బడసిన భావిజీవితశుభప్రతి
పాదక మౌను, ధాత్రి నే
ర్పడ సుయశంబు గల్గును ; భవ
జ్జయగాథల నాలపించు చె
ల్లెడలను దెల్గువా రనుసరింతురు
నీ నియమప్రభావముల్ !

కులుకుచు వంగి యైదువలకున్
నతి సేయుచుఁ గొన్న దీవనల్
బలమయినిల్వ, నిశ్చలతఁ
బాలనఁ జేసిన మూఁగనోములో
నలవడినట్టి యా పరిభవాయితమౌ
నును బల్కు తేనెలన్
జిలుకుచుఁ గ్రొంజవుల్ గలుపు నీ
తెఱంగున్ నుడికిన్ మెలంతుకా !

శ్రమపడి పల్లవాధరముఁ జక్కె
బిగించి సఖీమణుల్ సరా
గము లొనరింప నోర్చి, సరిగా
వ్రతమున్ నెఱవేర్చినట్టి నీ
కు, మహి నఖండసౌఖ్యములు
కోరినకోర్కెలు పండి, రాగర
క్తిమ హృదయమ్ము రంజిల సుఖింపు
భవజ్జయదీక్ష రక్షగా !

# ఇంద్రధనుస్సు

నీటు గలచోట, మబ్బులతోఁటలోనఁ
గోరి కూరిమిఁ జుక్కల పేరఁటాండ్రు
సరవిఁ దమయింటి యతిథి కాంపాఘలక్ష్మి
కందముగఁ దీర్చికట్టి రుమ్యాలచేరు.

*　　　　*　　　　*

కన్నుల్ గుట్టపడి యిట్టి రంగు లెచటం
　　గాలించి కైకొంటి ? నీ
కన్నం బోలిక లేని తూలికకు
　　దీర్ఘాయుస్సు ! యీ చిత్రమో
యన్నా, మిన్నున వ్రేలవేసితి వ
　　దేలా ? మబ్బు పిల్లల్ — మతే
మన్నం బైనిఁక నేమి — మాపుదురు ;
　　మాయన్ కాదె పో యింతకున్ !

*　　　　*　　　　*

ఈ విల్లలెక్కడవోయి ? యెక్కడితి
తండ్రీ ! నేరమింజేసి యే
వేవో కానిపనుల్ బొనర్చి రదె
పోసీ, బిడ్డలందింత దు
ర్భావంబే ? తలఁపున్నదే విలయ
మాపాదింపఁ ? జాల్చాలు ! క్రో
ధావేశ మ్ముపసంహరింపు మిఁక,
సంతానమ్ము క్షంతవ్యమా.

*　　　　*　　　　*

మలగొని కొండ నట్టనడుమం బడి
పోయిన యీ వెలుంగు త్రో
వల శ్రమయెంచకే నడచివచ్చిన
నీ యిలు సేర్చునంచుఁ గో
ర్కులు పురిగొన్న వీ మొదలెఱుంగని
మార్గము నాశ్రయించి యే
వలనఁ దుదిం గడింపఁగల స్వామి,
వచింపుము దోయిలించెదన్ !

*　　　　*　　　　*

మిన్నేటి తీరభూమిని యద్దకంపుఁ జీర
నారవైచినది యే యమరకాంత ?

గగనేందిరకు మచ్చికను బూవుల సరమ్ము
ముడిచినదే చుక్కముత్తయిదువ ?

మబ్బుదుప్పటికిఁ గ్రొంబట్టు వన్నెల యంచు
నేడ్కఁ గుట్టినది యే వేల్పు పడుచు ?

స్వర్గవాటికకుఁ బచ్చల సోగనిచ్చెన
నలువుగా నిల్పె నే నాగకన్య ?

తీరిచిరి కెంజివుళ్ల బల్ తోరణమ్ము
నెలమి, స్వాగతసత్కారములను నడుప
వేలుపులత్రోవ ; భువినుండి వెడలివచ్చు
నే కవికి ? వీరునకు ? ధరణీశ్వరునకో ?

# కాఁపుపడుచు

ఓ యెలనాఁగ, కోఁడి సిగ నుంచిన
పూవులు త్రోవరాలైన
న్యాయముగా; నెఱుంగ విసుమంతయు!
నేఁటికిఁ గాఁపురమ్ము గై
సేయగవచ్చి నాలుగు నిశీథులు
సాగవు, మూఁడునాళ్లలోఁ
దీయని కోర్కులెన్ని నిసదించిన
వే, యనురాగవల్లకిన్ ?

బుజమున దుత్తలో మగని బోనము
లా యపి చెప్పు? చేనికిన్
నిజముగ నీవు చేర్పడిన నే, కల
యాఁకలి తీఱిపోవ, నీ

రజనయనా, భవన్మృదుకరమ్ములఁ
బెట్టెద వంచుఁ గాక, అ
క్కజముగ నేల సాపడు? నిగారఁపుఁ
గూరుము లెంత సేయునే!

పవలు పొలమ్ములోఁ బడిన పాటు
శమింపగ నెమ్మొ కాని కేల్
జివురులు పట్టి యూఁపుకొను చెయ్యవా
ముచ్చట లాడుచుండి: వే
కువలను మేఁతకై చని శకుంతము
లిండ్లకుఁ జేరు వేళ గా
రవమున నింటికిం గలసిరాఁ గను
గొంటిని మిమ్ము నిర్భరన్.

ఈ పనిమాలు పెండ్లి నడ లెందులకే!
మొదలెల్లఁ గండ్లు గా
గా, పని మాని యా వలపుకాఁ డట
నీ వరుడెంచు త్రోవలం

E.E.

జూపు నిగుడ్చి మాటికినిఁ జూచెదీఁ
బోఁగదవమ్మ ! క్రొత్త లీ
తీపులుతీయముల్ ! మమత
తీఱని ప్రొద్దులు రావు పోయినన్!

తొయ్యలి, నీవులేక పనితోఁచదు
వానికి ; వాఁడులేక నీ
కియ్యలు సేరరాదు, కలయించిన
కూరుము లెంతగట్టివో !
తియ్యని యీవసంత మరుదెంచిన
సౌఖ్యము మీకుఁగాక, యే
యయ్యకు నమ్మకుం గలుగునా ?
మగనాలి వెలుంగ వింతయున్!

ఒడలువంచి పనిసవరించెడి పలంతి
కాఁపుపడుచ వీవు ; పనిలేక సమయమ్ము
వితయొనర్చు సోమరి కవి పీఁడు ; వీని
సొద లవేటికి ? నీపనిఁ జూచుకొనుము !

# కవిరాజు

అలఘుకవికులమూర్ధన్యుఁ డతఁడు ; కుటిల
మానవసమాజకల్పితన్యాయహీన
శాసనాధీనదుర్బలస్వాంతుఁ డతఁడు
కాఁడు ; కాఁడు, విశృంఖలకలుషబుద్ధి !

అతని లోకమోహనకళాభి
నివేశము, శేముషీసమా
నీత యశస్సుగంధము, పునీతము ;
దివ్యము ; స్వార్థపంకిలో
త్పాతవివేకసంకుచిత భావు
లొకింత యెఱుంగలేక యే
వో తగరాని మాట లనుచుందురు
పాపము మాటుఁగట్టుచున్.

వేకువవేళఁ గన్నులను విచ్చిన
చక్కని పూలతేనె య
ట్టాఁకలి తీఱఁ ద్రావు, మధుపార్భకు
లించుకఁ జేరరాక క
న్నాకగు మేలిసంపెఁగ యొయారము
పోలిక జీవనమ్ము పూ
ర్ణాకృతిఁ దాల్చె, నంతె ; మలి
నానుభవక్రియకున్ దవీయమై.

మెల్లఁగా సాగిపోయెడి మేఘశకల,
మింత కదలని పర్వతశృంగసీమ,
నీటఁ బడివచ్చు నా సెలయేటినురుఁగు
భువనమోహనసందేశములను దెచ్చు.

ఐహిక మోహ బంధనములందుఁ
దగుల్కొని యున్నవారి కే
యూహలు దెచ్చి యీక తమయున్కియె
చూపని ముగ్ధమోహన

స్నేహమయమ్ములైన జడచేతనముల్
కవి పల్కులందుఁ బ్ర
త్యూహము లేక నైజవిభవోన్నతి
వెల్గెడి నక్షరమ్ములై !

రాజాస్థానము లెన్నియో యతని గ
ర్వాలంకృతశ్రీప్రదాం
భోజమ్ముల్ దలఁదాల్చి శాశ్వత
పదమ్మున్ బొంది వర్ధిల్లు ; ని
స్తేజంబై చను వైరిపండిత ము
ఖాసీనద్యశశ్చంద్రికల్
జేజేవెట్టుచు వాని దిగ్విజయ
లక్ష్మీమందహాసమ్ములో.

పాడులోకము ! తనబుద్ధి బండలైన ;
అతని సచ్ఛీలమునకు దుర్మతిఁ గళంకుఁ
దెచ్చిపెట్టెను ; సరసులు తెలియరే ని
జమ్ము ; దాని సున్నఁపుఁగంట దుమ్ముజల్లి ?

# సాక్షాత్కృతి

తల్లీ, ఆంధ్రపురంధ్రి, యిప్పటికి
మూఁతల్ వడ్డ నేత్రమ్ములు
త్ఫుల్లాంభోజములయ్యె ; నీ వనఁగ
నేమో యెంచుకోలేని యీ
యుల్లమ్మింతకుఁ దల్లడిల్లినది ; నీ
యూహాతీత సాక్షాత్కృతుల్
దెల్లంబైనవి నేటికీజడుని బుద్ధిన్
బ్రేమవారాన్నిధీ !

తెనుఁగుం దేశము పుట్టినిల్లు, గురులుం
దిద్దించి నా రోనమాల్
దెనుఁగుం బాసను ; ఈ శరీరమిది,
తల్లీ, పుష్టిఁ జేకొన్న దీ

తెనుఁగుం బంటలఁ ; జుట్టు ప్రక్కములు
నీ తెన్గుల్, సమస్తంబు నీ
తెనుఁగే యంచు నెఱింగితిన్ గత
పరాధీనప్రసన్నాత్మలో.

నిలువన్ నీడయుఁ గూడుఁగూడఁ గఱవో
నిర్భాగ్యదేశీయు మూ
ర్తుల కంఠమ్మున నీదు వేదన ; వెతల్
దోఁగాడు నా చూపులం
జెలువుంబాసిన నీ ముఖమ్ము గనుపించెన్ !
సత్య మిన్నాళ్ళకుం
దెలిసెన్ నీకలరూప మెల్లయు !
నమస్తే అస్మదాంధ్రావనీ !

"ఇందలి చిత్రములు నాకృతజ్ఞతతోపాటు
గడించుకొన్న గౌరవమునకు భాగస్వాములు
శ్రీ కృష్ణమూర్తి, నరసింహాచార్య
సుహృన్మణులు."

ఆంధ్రభూమి ముద్రణాలయము, వేపేరి, మదరాసు.

# కావ్యమాల


| | | | |
|---|---|---|---|
| 1 | ఆవాహనము | ... | ౧ |
| 2 | ప్రణయబంధము | ... | ౩ |
| 3 | సుభాషితము | ... | ౬ |
| 4 | రేరాణి | ... | ౧౨ |
| 5 | చుక్క | ... | ౧౫ |
| 6 | తుంపరలు | ... | ౧౭ |
| 7 | సాకీ | ... | ౨౧ |
| 8 | చందమామ | ... | ౨౭ |
| 9 | పూలమాల | ... | ౩౦ |
| 10 | మెఱపు | ... | ౩౫ |
| 11 | తేఁటిబోటి | ... | ౩౮ |
| 12 | సాఫల్యము | ... | ౪౩ |
| 13 | [illegible] | ... | ౪౬ |
| 14 | [illegible] | ... | ౫౦ |
| 15 | తరంగిణి | ... | ౫౩ |
| 16 | మూఁగనోము | ... | ౫౬ |
| 17 | ఇంద్రధనుస్సు | ... | ౬౨ |
| 18 | [illegible] | ... | ౬౫ |
| 19 | కవిరాజు | ... | ౬౮ |
| 20 | సాక్షాత్కృతి | ... | ౭౧ |


UNIVERSITY OF HYDERABAD LIBRARY S. N. Reddy

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. 81 Acc. No. 29153
B22V

DATE DUE

DURATION OF LOAN—Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29153

Call No. 81 B22V

Author [illegible]

Title [illegible]

**UNIVERSITY OF HYDERABAI**

**LIBRARY**

**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**